639) సాళంగనాట

ప॥ ఇంకనేల నాకు వెర పింతమాట గలిగియు । సంకెలెల్ల బాసె నాస్వతంత్రము లొక్కటే ॥

చ॥ నే నెంతపాపబుద్ధినై నేర మెంతచేసినాను । కానీలే నన్నేలేవాడు కావగలడు ।
ఆనతిచ్చె దొల్లె యాతడదె చరమార్థమందు । మేనిదోసమెల్ల బాపి మే లొసగేననుచు ॥

చ॥ మట్టు లే కతని నెంతమరచి నే వుండినాను । పుట్టించినదేవుడే ప్రోవగలడు ।
గుట్టుచూపె తొల్లె తనగుణము పాండవులందు । గట్టిగా దనవారైతే కాచుకుందు ననుచు ॥

చ॥ తప్ప నే నడచినాను తగిలి శ్రీవేంకటేశు- । డొప్పులు సేసి రక్షించ నొద్దగలడు ।
చెప్పనేల గోపికలు సేసినదోసాలు దొల్లి । కప్పక పుణ్యాలు సేసె ఘనుడ దాననుచు ॥